## బిఆర్ఎస్ ఆవిర్భావ సభకు తరలి రండి

**ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి**

**చిన్నశంకరంపేట, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** రాష్ట్ర సంక్షేమ పథకాలు దేశమంతా విస్తరించేలా సిఎం కేసీఆర్ ఎనలేని కృషి చేస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం మండల పరిధి గవ్వలపల్లిలో ఏర్పాటు చేసిన స్థానిక విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ పార్టీని స్థాపించి 22 సంవత్సరాలు కావస్తుందని, మెదక్ పట్టణంలో నిర్వహించే భారాస పార్టీ ఆవిర్భావ ప్రతినిధుల సభకు ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, భారాస పార్టీ నాయకులు పెద్ద ఎత్తున తరలి వచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అదే రోజు ప్రతి గ్రామంలో పార్టీ జెండాను ఆవిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు పట్లోరి మాధవి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు లక్ష్మారెడ్డి, సర్పంచులు మంగాదేవి, గోపాల్‌నాయక్, సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త

## జాతర మహోత్సవాలకు ముస్తాబవుతున్న నల్లపోచమ్మ

**-27 నుంచి జూన్ 8 వరకు ఉత్సవాలు**

**మనూర్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:**

ఏడువారాల జాతర మహోత్సవాలకు మండలంలోని బోరంచ గ్రామంలో కొలువున్న నల్ల పోచమ్మ తల్లి ఆలయం ముస్తాబవుతోంది. ఏప్రిల్ 27న మొదటి గురువారం శ్రీనల్లపోచమ్మ అమ్మవారికి పంచామృత అభిషేకం, కుంకుమార్చన, విశేష పూజలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ కార్య నిర్వాహణాధికారి మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. మే 4,11,18,25, జూన్ 1 తేదీలలో గురువారం అమ్మవారికి విశేష పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జూన్ 8న ఏడువారాల జాతర మహోత్సవాలు ముగింపును పురస్కరించుకుని ఆలయంలో పంచామృత అభిషేకాలు, అమ్మవారికి కుంకుమార్చన, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఆలయానికి జిల్లాతో పాటు కర్నాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి భక్తులు వస్తారని, అందుకు భక్తులకు ఎలాంటి ఇబ్బందుల కల్గకుండా తగు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ ఇఓ మోహన్‌రెడ్డి వివరించారు.



తెలంగాణ తల్లి వేషధారణలో పట్నం మాన్యత

## తెలంగాణ సంస్కృతిని చాటి చెప్పిన మాన్యత

**సంగారెడ్డి మున్సిపాలిటీ, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:**

తెలంగాణ సంస్కృతిని ఇతర రాష్ట్రాల్లో చాటిచెప్పిన పట్నం మాన్యత అని చెప్పుకోవచ్చును. తెలంగాణ తల్లి తెలంగాణ ప్రజలకు ప్రత్యేకమైన మాతృదేవత, మండలానికి ప్రాతినిత్యంగా తెలంగాణ ప్రజలు స్వీక రించారు.ఇంతటి గొప్ప విషయాన్ని సంస్కృతిని ఇతర రాష్ట్రాలకు మరో సారి తెలియజేసిన ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్ పట్నం మాన్యత సొంత జిల్లా సంగారెడ్డి, సంగారెడ్డి మండలంలోని పసల్వాది గ్రామం నుంచి జూనియర్ మిస్ ఇండియా 2023కి ఎంపికైంది. గత సంవత్సరం 2022 నవంబరు నెల హైదరాబాద్‌లో పోటీలు నిర్వహించగా దాదాపు 15 రాష్ట్రాలు జూనియర్ మిస్ ఇండియా పోటీల్లో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి పట్నం మాన్యత సెమీ ఫైనల్‌కు ఎంపికైంది. అనంతరం ఫైనల్లో 2023 ఏప్రిల్ నెలలో ముంబాయిలో నిర్వహించారు. ముంబైలో 27 రాష్ట్రాలు తలపడగా అందులో తెలంగాణ రాష్ట్రం నుంచి మన పట్నం మాన్యత తెలంగాణ తల్లి వేషధారణలో కట్టు, బొట్టు, చేతిలో బతుకమ్మతో ప్రదర్శించగా ఫైనల్‌కు ఎంపికైంది. తన ప్రదన్శన చూస్తుంటే నిజంగా తెలంగాణ తల్లి నడుచుకుంటూ వస్తున్నట్టు ఉంది. అతి చిన్న వయసులో ఇంతటి గొప్ప విజయాలను సొంతం చేసుకుంటున్నా మానత్యకు అభినందనలు తెలిపారు. ఫైనల్ పోటీల్లోనూ నెగ్గాలని ప్రతి ఒక్కరు కోరుకుంటున్నారు.

## వర్షానికి పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య**



మాట్లాడుతున్న పొన్నాల లక్ష్మయ్య

**కొమురవెల్లి, ఏప్రిల్ 23, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఐనాపూర్, పోసాన్‌పల్లి, నాగపూరి, గుండికుంట, పోతిరెడ్డిపల్లి, పెదరాజుపేట గ్రామాలలో మాజీ మంత్రి, టిపిసిసి మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య అదివారం పర్యటించి వడగళ్ల వానతో నష్టపోయిన పంటలను పరిశీలించి రైతులను ఓదార్చారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.40 వేల అర్థిక సహాయం అందించాలన్నారు. గతంలో కూడ పంటలు నష్టపోయిన రైతులకు రూపాయి ఇవ్వలేదన్నారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలన్నారు. పంటలు నష్టపోయిన రైతులకు అండగా ఉంటామన్నారు. ఆయన వెంట పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు గురవయ్యగౌడ్, గిరికొండల్‌రెడ్డి, నరసింగరావు, బాలయ్య, శ్రీనివాస్ రెడ్డి, నరసయ్య, కనకయ్య, వెంకటస్వామి తదితరులు ఉన్నారు.

### నష్టపోయిన పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే



నష్టపోయిన పంటలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే యాదగిరిరెడ్డి

మండల పరిధిలోని ఐనాపూర్, పోసాన్‌పల్లి, గురువన్నపేట గ్రామాల్లో శనివారం సాయంత్రం కురిసిన వడగళ్లవానతో నష్టపోయిన పంటలను జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అదివారం పరిశీలించారు. పంటలు నష్టపోయిన రైతులను ఓదార్చి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వ పరంగా అదుకునేలా తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అయన వెంట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గీస బిక్షపతి, జడ్పీటిసి సిద్దప్ప, వైస్ ఎంపిపి రాజేందర్‌రెడ్డి, సుంకూర్ మల్లేశం, తలారి కిషన్, మెరుగు కృష్ణ, గోపాల్‌రెడ్డి, జయరాములు, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి**

**చిన్నశంకరంపేట, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, రైతులు ఎలాంటి ఇబ్బందులకు గురి కావద్దు అనే ఉద్దేశంతోనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ప్రారంభించిందని ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని గవ్వలపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాలలోనే ధాన్యాన్ని విక్రయించాలన్నారు. లారిలు,గన్ని సంచుల కోరత లేదన్నారు. కొనుగోలు సమయంలో బస్తాలు వెనుక ముందు అవుతాయని రైతులు సమన్వయం పాటించాలన్నారు. అన్ని గ్రామాల్లో సోసైటి చైర్మన్లు విడిగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని, అన్నధాతకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డా కేసీఆర్ అనేక సంక్షేమపథకాలను ప్రవేశపెట్టి దేశానికే రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలబెట్టారన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు పట్లోరి మాధవి, బిఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు పట్లోరి రాజు, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు పట్లోరి రాజు, సర్పంచి మంగాదేవి, సోసైటి చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు యాదవరావు, అంజిరెడ్డి, లింగారెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గోన్నారు.



గవ్వలపల్లిలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**మంత్రి హరీష్‌రావు**

**సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

ప్రభుత్వానికి వారధులు.. పార్టీకి సారథులు యువతనేనని.. మతాల మధ్య చిచ్చులేపే పార్టీలతో యువత అప్రమత్తంగాఉంటూ..ఉచ్చులోకి పోకుండా ప్రతిఘటించాలని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు సూచించారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం నియోజకవర్గ యువజన నాయకులతో సమావేశం నిర్వహించారు. అనంతరం నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్ష, కన్వీనర్‌ను మంత్రి నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలో ్లకి తీసుకెళ్లాలన్నారు. యువత భావితర నాయకులుగా ఎదగాలన్నారు. ఉద్యమ కాలం నుంచి ప్రభుత్వం ఏర్పాటు ప్రగతి వరకు పార్టీలో యువత కీలక భూమిక పోషించరన్నారు. త్వరలో యువజన విద్యార్థి నియోజకవర్గ సమ్మేళనాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గ యువజనవిభాగం అధ్యక్షులుగా నిమ్మ రజనికాంత్‌రెడ్డి, కన్వీనర్‌గా భానుచందర్‌గౌడ్‌లను నియమించారు. కార్యక్రమంలో పార్టీ నాయకలు, సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్‌రెడ్డి, సాయిరాం, రాజనర్సు, కొండం సంపత్‌రెడ్డి, మెరుగు మహేష్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు

**బిజెపికి రాం రాం..బిఆర్ఎస్‌లో చేరిక**

సిద్దిపేట అర్బన్ మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు పెంబర్ల యాదగిరి యాదవ్ బిజెపికి రాం రాం చెప్పి మంత్రి తన్నీరు హరీష్‌రావు సమక్షంలో 50 మంది అనుచరులతో కలిసి గులాబీ తీర్థం పుచ్చుకున్నారు.

అదివారం జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో అ పార్టీ రాజీనామా చేసి బిఅర్ఎస్ తీర్థంపుచ్చుకున్నా యాదగిరితో పాటు మరో 50 మంది కార్యకర్తలకు మంత్రి హరీష్‌రావు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి అహ్వానించారు.

# తడిసిన ధాన్యం పూర్తిగా కొనుగోలు చేస్తాం

**ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్**

**హుస్నాబాద్ రూరల్, ఏప్రిల్ 23,ప్రభాతవార్త**

అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసి అన్నదాతకు నా ్యయం చేస్తుందని ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ అన్నారు. శనివారం అకాల వర్షానికి గురై హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్‌లో ఆరబోసిన ధాన్యం తడిసిపోయిన నేపథ్యంలో ఆదివారం ఆయన పరిశీలించి అన్నదాతలకు భరోసా ఇచ్చారు. వరి, మొక్కజొన్నలు, పొద్దు తిరుగుడు ధాన్యం నానిన రైతులు ఆందోళన చెందవద్దని తడిసిన పూర్తి ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఎమ్మెల్యే సతీష్‌కుమార్ హామీ ఇచ్చారు. శనివార ం రాత్రి కురిసిన అకాల వర్షానికి మార్కెట్ యార్డులో తడిసిన వరిధాన్యం, మొక్కజొన్న, పొద్దు తిరుగుడు పంటలతో పాటు రాలిన మామిడి కాయలను ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా అకాల వర్షం కారణంగా కొనుగోలు కేంద్రాలలో తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టించి మిల్లర్లు కొనేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పంటలు నానాయని రైతులు ఆంతోళన చెందవద్దని తడిసిన ప్రతీ గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అభయమిచ్చారు. తడిసిన ధాన్యం ఆరబెట్టిన తర్వాత ఎ గ్రెడ్ ఉంటే రూ. 2,060,బి గ్రేడ్ ఉంటే రూ. 2,040 మద్దతు ధరను ప్రభుత్వం అందిస్తుందన్నారు. కేసీఆర్ ప్రభుత్వం రైతుల శ్రేయస్సు కోరే ప్రభుత్వం అని రైతులను కడుపులో పెట్టుకుని చూసుకుంటూ వారికి నష్టం జరగకుండా చూసుకుంటామన్నారు. మార్కెట్ యార్డులో త్వరలోనే మక్కల కొనుగోలు కూడా ప్రారంభిస్తామన్నారు.మార్కెట్‌లో తడిసిన మక్కలను సైతం కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు.



మార్కెట్ యార్డులో తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సతీష్‌కుమార్ తదితరులు

మక్కలకు భయట మార్కెట్ కంటే అదనంగా 100రూపాయలు చెల్లించి 1900 మద్దతు ధరతో కొనుగోలు చేయనున్నట్లు స్పష్టం చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మెన్ ఎడబోయిన రజినితిరుపతిరెడ్డి,మున్సిపల్ చైర్‌ప ర్సన్ ఆకుల రజితవెంకన్న, మున్సిపల్ వైస్‌చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి, ఎంపిపి లకావత్ మానస సుభాష్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బిఆర్ఎస్ నేతలు

## ప్లీనరీ, ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేద్దాం

చిన్నకోడూరు, ఏప్రిల్ 23, ప్రభాతవార్త : మండల పరిధిలోని మెట్టుబండల వద్ద ఈనెల 25న నిర్వహించనున్న బిఆర్ఎస్ నియోజకవర్గ ప్లీనరీ, మండల అత్మీయ సమ్మేళనానికి ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వేలేటీ రాధాకృష్ణశర్మ పిలుపునిచ్చారు. అదివారం మండల పరిధిలోని ప్లీనరీ, అత్మీయ సమ్మేళనం నిర్వహించే స్థలంలో సన్నాహక సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటీ వరకు పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. అత్మీయ సమ్మేళనం ద్వారా సిద్దిపేటలో జరిగిన అభివృద్ధిపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేయనున్నట్లు తెలిపారు. అత్మీయ సమ్మేళనం ద్వారా పార్టీ నాయకులు, కార్యకర్తల సమస్యలు తెలుసుకోవడంతో పాటు పార్టీ బలోపేతంపై చర్చించడం జరుగుతుందన్నారు. సభకు 14 వేల మంది పాల్గొంటారని తెలిపారు. చిన్నకోడూరులో భారీ జెండా అవిష్కరించి అక్కడి నుంచి బైక్ ర్యాలీగా సభాస్థలికి మంత్రి చేరుకుంటారని తెలిపారు. సమావేశంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కూర మాణిక్యరెడ్డి, కాముని శ్రీనివాస్, కాముని ఉమేష్‌చంద్రం, ఇట్టబోయిన శ్రీనివాస్, సదానందంగౌడ్, కనకరాజు, రవీందర్‌రెడ్డి, కాల్వ ఎల్లయ్య, పాపయ్య, వేణు, మధుసూదన్‌రెడ్డి, వైకుంఠం, రఘు, అనంద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నేటి పర్యటన రద్దు

**బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గౌరీశంకర్**

**కొల్చారం, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ధాన్యం కొనుగోలు కేంద్రా లను ప్రారంభించే కార్యక్రమం అనివార్య కారణాల వల్ల రద్దయిందని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గౌరీశంకర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరిగి ఎప్పుడు నిర్వహించడం జరుగుతుందో త్వరలో తెలుపు తామన్నారు. ఎంపీపీ, జెడ్పీటీసీ, సర్పంచులు, ఎంపీటీసీలు, రైతుల, భారాస నాయకులు, కార్యకర్తలు ఈ విషయాన్ని గమనించాలన్నారు.

## మత్స్యకారులతో ఎమ్మెల్యే సమావేశం

**కంగ్టి, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** మత్స్య పారిశ్రామిక సహకారం సంఘం బాధ్యులతో నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డిని ముర్కుంజాల్ గ్రామ మత్స్య, పారిశ్రామిక సంహకారం సంఘం బాధ్యులు ఆదివారం ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. మత్యకారులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. సహకార సంఘాలకు అందిస్తున్నట్లు తమకు సదుపాయాలు కల్పించాలని బాధ్యులుకోరగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గంగారాం, మత్యకార సంఘం బాధ్యులు పాల్గొన్నారు.

**ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే...**

మండలంలోని నాగూర్(బి) గ్రామానికి చెందిన కాశీరాం కుమారుడు విజయ్ ఇల్లు కూలిపోవడంతో అవస్థల్లో ఉన్న విజయ్‌ను ఎమ్మెల్యే ఆదుకున్నారు. ఆదివారం బాధితుడు ఎమ్మెల్యేను కలిసి తన మొరను వెల్లబోసుకోగా స్పందించిన ఎమ్మెల్యే తక్షణ సహాయంగా 5వేల రూపాయలను అందించారు. ప్రభుత్వం తరఫున నష్టపరిహారం అందేలా చూస్తానని, డబుల్ బెడ్ రూం ఇంటిని అందిస్తామని ఎమ్మెల్యే హామి చేశారు.

# క్యాన్సర్ నియంత్రణకు ప్రభుత్వం చర్యలు

**సిగరెట్లు, బీడీలు, చుట్ట, గుట్కా, జర్దాలకు దూరంగా ఉండాలి**

**శారీరక శ్రమ, వ్యాయామం చేయాలి**

**మంత్రి హరీష్‌రావు**

**సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

క్యాన్సర్ నియంత్రణకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని మంత్రి హరీష్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని సర్వజన అసుపత్రిలో డే కేర్ కీమో థెరపి సెంటర్‌ను అదివారం అయన ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రంలో మొట్టమొదటి డే కేర్ కీమో థెరపీ సెంటర్‌ను సిద్దిపేట ఆసుపత్రిలో ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. సిద్దిపేటతో పాటు ఖమ్మం, కరీంనగర్, వనపర్తి, సిరిసిల్లలో మంజూరు చేసుకోవడం జరిగిందన్నారు. క్యాన్సర్ వ్యాధి తీవ్రత ఉన్న రోగులకు హైదారాబాద్‌కు వెళ్లకుండా జిల్లాలోనే కీమో థెరపి సేవలు అందిస్తారని తెలిపారు. ఎంఎన్ జే క్యాన్సర్ అసుపత్రిలో శిక్షణ పొందిన మెడికల్ అఫీసర్, ఇద్దరు స్టాఫ్ నర్సులు ఉంటారని రోగులకోసం 4 పడకలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 60 రకాల మందులు అందుబాటులో ఉంటాయన్నారు. 4 లక్షల విలువైన వైద్యం ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందన్నారు. క్యాన్సర్‌ను ప్రాథమిక దశలో గుర్తించకపోవడం వలన వ్యాధి ముదిరిన దశలో తీవ్ర అనారోగ్య పరిస్థితుల్లో ఆసుపత్రులో చేరుతున్నారని తెలిపారు. క్యాన్సర్ వచ్చిన వారికి మెరుగైన చికిత్స అందించి వారిని కాపాడుకోవడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఎంఎన్‌జె అసుపత్రి రూ.120 కోట్లతో స్టేట్ క్యాన్సర్ సెంటర్‌గా అభివృద్ధి చేసేందుకు చర్యలుతీసుకోవడం జరుగుతుందన్నారు. హెల్త్ ప్రొఫైల్ పథకం ద్వారా సాధారణ క్యాన్సర్ వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తించడానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.సిగరెట్లు, బీడీలు, చుట్ట, గుట్కా, జర్దాలకు దూరంగా ఉండాలన్నారు. శారీరక శ్రమ, వ్యాయామం చేయాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఫారూఖ్‌హుస్సేన్, డిఎం అండ్ హెచ్ఓ కాశీనాథ్, వైద్యులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు. కాగా బసవేశ్వరుడి జయంతి సందర్భంగా సిద్దిపేట పట్టణంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన సేవలను కొనియాడారు.



డే కేర్ కీమో థెరపి సెంటర్‌ను ప్రార ంభిస్తున్న మంత్రి

**దివ్యాంగుల సంక్షేమాని ప్రభుత్వం కృషి**

దివ్యాంగుల సంక్షేమం కోసం సిఎం కెసిఆర్ కృతనిశ్చయంతో పనిచేస్తున్నారని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో అదివారం 50 మంది దివ్యాంగులకు త్రై స్కూటీలను పంపిణీ చేసి మాట్లాడారు. ప్రభుత్వం రూపాయి ఖర్చు లేకుండా దివ్యాంగులకు 1,0,400 విలువైన త్రై స్కూటీలను అందిస్తుందన్నారు. దేశంలో ఎక్కడ లేనివిధంగా సిఎం కెసిఆర్ వికలాంగులకు రూ.3 వేల పెన్షన్ అందిస్తున్నారని తెలిపారు. డబుల్ ఇంజన్ సర్కారుగా ప్రగల్బాలు చెబుతున్న బిజెపి, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో రూ. 5 నుంచి 6 వందల పింఛను అందిస్తున్నారని నతెలిపారు. ప్రభుత్వ పథకాలు లబ్ధిపొందుతున్న వారు ప్రభుత్వానికి అండగా నిలువాలన్నారు. కార్యక్రమంలో సూడా చైర్మన్ మారెడ్డి రవీందర్‌రెడ్డి, రాష్ట్ర నర్సి ంగ్ కౌన్సిల్ సభ్యులు సాయిరాం, బిఅర్ఎస్ పట్టణ అధ్యక్షులు కొండం సంపత్‌రెడ్డి, బిఅర్ఎస్ నాయకులు మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



బసవేశ్వరుడి చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పిస్తున్న రమేష్

## సంఘ సంస్కర్త మహాత్మా బసవేశ్వరుడు

**-అదనపు కలెక్టర్ రమేష్**

**మెదక్ అర్బన్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** సంఘ సంస్కర్త, సామాజిక తత్వవేత్త మహాత్మా బసవేశ్వరుడిని తెలంగాణ ప్రభుత్వం గౌరవించి అధికారికంగా జయంతి వేడుకలను నిర్వహిస్తుందని అదనపు కలెక్టర్ రమేష్ అన్నారు. అక్షయ తృతీయ సందర్భంగా ఆదివారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో బీసీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బసవేశ్వరుడి 890వ జయంతి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రమేష్, అధికారులు లింగాయత్ నాయకులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జ్యోతిని వెలిగించి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడే సమాజంలో కల, వర్ణ, లింగ వివక్షతను సమూలంగా వ్యతిరేకించి అందరూ సమానమేనని పోరాడిన అభ్యుదయవాదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, జిల్లా యువజన క్రీడల అధికారి నాగరాజు, బీసీ అదనపు సంక్షేమ అధికారి నాగరాజుగౌడ్, లింగాయత్ సమాజం జిల్లా ప్రెసిడెంట్ మల్లప్ప, వైస్ ప్రెసిడెంట్ సంగమేశ్వర్, పీడీ ఆనందం, పట్టణ ప్రెసిడెంట్ శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ రవి, సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమానికి ఊపిరులు ఊదిన ఘనత దుబ్బాక కార్యకర్తలదే : ఎంపి ప్రభాకర్‌రెడ్డి



గంగమ్మ దేవాలయంను పరిశీలిస్తున్న ఎంపి ప్రభాకర్‌రెడ్డి

**తొగుట, ఏప్రిల్ 23, ప్రభాతవార్త :** గంజి మెతుకులు తాగి, అటుకులు బుక్కి తెలంగాణ ఉద్యమానికి ఉపిరులు ఊదిన ఘనత దుబ్బాక నియోజకవర్గ కార్యకర్తలకే దక్కుతుందని మెదక్ ఎంపి, బిఅర్ఎస్ జిల్లా అధ్యక్షులు కొత్త ప్రభాకర్‌ఎడ్డి అన్నారు. మండల పరిధిలోని కాన్గల్‌లో ఇటీవల మృతి చెందిన బిఅర్ఎస్ నాయకులు మరుపల్లి శ్రీనివాస్‌గౌడ్ కుటుంబీకులను పరామర్శించి ఓదార్చారు. అయన మృతి పార్టీకి తీరని లోటన్నారు. కార్యకర్తల కుటుంబాలను కడుపులో పెట్టుకొని కాపాడుకుంటామన్నారు. అనంతరం బాధిత కుటుంబానికి రూ.20 వేల అర్థిక సహాయం అందించారు. గుడికందుల గ్రామంలో ఇటీవల మరణించిన మాజీ సొసైటీ డైరెక్టర్ బైండ్ల రామస్వామి, బిఅర్ఎస్ సీనియర్ నాయకులు రామారం గోపాల్‌రెడ్డి కుటుంబ సభ్యులను ఎంపి పరామర్శించి అర్థిక సహాయం అందించారు. తొగుటలో గ్రామ బిఅర్ఎస్ పార్టీ అధ్యక్షులు సిలివేరి శ్రీనివాస్‌గౌడ్ తండ్రి నర్సాగౌడ్ అనారోగ్యంతో బాధపడుతుండగా అయనను పరామర్శించి అర్థిక సహాయం అందించారు.

**మల్లన్న సాగర్ ఫలితాలు అందుతున్నాయి**

కరువు కాటకాలకు నిలయమైన దుబ్బాక నియోజకవర్గంలో సిఎం కెసిఆర్ చొరవతో సాగునీటి గోస తీరిందని ఎంపి అన్నారు. కాన్గల్ పెద్ద చెరువు వద్ద నిర్మిస్తున్న గంగమ్మ దేవాలయంను అయన సందర్శించారు. ఎండా కాలంలో చెరువు నిండా నీళ్ల చూసి సంతోషపడ్డారు. అనతరం కాన్గల్‌లో మే 4 నుంచి నిర్వహిస్తున్న పెద్దమ్మ వార్షికోత్సవ అహ్వాన పత్రికను ముదిరాజ్ సంఘం ప్రతినిధులు ఎంపికి అందజేశారు. దుబ్బాక నియోజకవర్గ సమగ్ర అభివృద్ధియే లక్ష్యంగా పనిచేయడం జరుగు తుందన్నారు. వాగుగడ్డ నుంచి జప్తిలింగారెడ్డిపల్లి మీదుగా పెద్దచెప్యాల వరకు జరుగుతున్న బీటీ రోడ్డు రిన్యూవల్ పనులను ఎంపి పరిశీలిం చారు. అయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు జీడిపల్లి రాంరెడ్డి, కన్నయ్యగారి హరికృష్ణారెడ్డి, బాసిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, భాస్కర చారి, బక్కి వెంకటయ్య, చిలువేరి రాంరెడ్డి, మల్లయ్య, ప్రేమల చంద్రా రెడ్డి, యాదగిరి, అరుణ్‌కుమార్, పులి రాజు, కనకయ్య, శ్రీనివాస్‌గౌడ్, నరేందర్‌గౌడ్, రమేష్‌గౌడ్, గురువారెడ్డి, లక్ష్మీనారాయణ, శ్రీధర్, ఎల్లం, హన్మంతరెడ్డి, రాజశేఖర్, యాదగిరి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అనుచిత వాఖ్యలకు క్షమాపణ చెప్పాల్సిందే

**చిన్నశంకరంపేట,ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** బిజెపి ఎమ్మెల్యే ఈటేల రాజేందర్ టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిపై చేసిన అనుచిత వాఖ్యలపై బహిరంగ క్షమాపణ చెప్పాలని మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉదయ్ కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం చిన్నశంకరంపేట పట్టణంలో ఈటేల రాజేందర్ రెవంత్‌రెడ్డిపై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఈటేల రాజెందర్ దిష్టిబోమ్మతో శవయాత్ర నిర్వహించి మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్‌చౌరస్తా వద్ద ఈటేల దిష్టిబోమ్మను దహనం చేశారు. అనంతరం ఉదయ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రెవంత్ రెడ్డి నిరంతరం ప్రజల పక్షాన ఉంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న ఎకైక నాయకుడని, రేవంత్ రెడ్డిపై లేనిపోని ఆరోపణలు చేస్తే ఖబడ్దార్ అని హెచ్చరించారు. తప్పుడు ప్రచారాలు చేస్తే ఊరుకునేది లేదన్నారు. ఈటేల బిఆర్ఎస్ పార్టీలో ఉన్నప్పుడు అవినీతికి వత్తాసు పలుకుతూ, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ నేతలను విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. ఈటేల ఆరోపణలు చేయగానే రెవంతరెడ్డి భాగ్యనగరంలోని భాగ్యలక్ష్మి అమ్మవారి దగ్గర ఒట్టు పెట్టుకొని తడిబట్టలతో నిజాయితీగా మాట్లాడుదాం అంటే పారిపోయి ముఖం చాటేసిన వ్యక్తి ఈటేల రాజెందర్ అని ఎద్దెవా చేశారు. వెంటనే రేవంత్‌రెడ్డికి బహిరంగ క్షమాపణ చెప్పకుంటే తెలంగాణలో ఈటేల ఎక్కడికి వెళ్లిన యువజన కాంగ్రెస్ నాయకులు అడ్డుకుంటారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకట్‌గౌడ్, శ్రీనివాస్, మహిపాల్, స్వామి, పవన్,పద్మారావు, అక్బర్, పట్నం నరేష్, అనిల్,రాజు,చింటూ, నర్సింలు, రాముల, మధుకర్, బిక్షపతి, రాజు, రమేష్,శ్రీనివాస్,భాను, ఎల్లం, నవీన్, మహెందర్ వివిధ గ్రామాలకు చెందిన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



రాజేందర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు


మహాత్మా బసవేశ్వరుడి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

## ఘనంగా బసవేశ్వరుని జయంతి వేడుకలు

**పటాన్‌చెరు, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** మహాత్మా బసవేశ్వరుడి 890వ జయంతిని పురస్కరించుకొని పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని శాంతినగర్ కాలనీ జాతీయ రహదారి ప్రక్కన గల అశ్వారుడ బసవేశ్వరుడి విగ్రహానికి స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌కుమార్, కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్, తెల్లాపూర్ మున్సిపాలిటీ వైస్‌చైర్మన్ రాములు గౌడ్, టీఆర్ఎస్ నాయకులు గూడెం మధుసూదన్‌రెడ్డి, పొగాకు బసవేశ్వర్, నాయకులు, వీరశైవ లింగాయత్ సమాజం ప్రతినిధులు పాల్గొన్నారు.

**కొమురవెల్లిలో...**


బసవేశ్వరుని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**కొమురవెల్లి, ఏప్రిల్ 23, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని మల్లికార్జున స్వామి దేవాలయంలో బసవేశ్వర 890వ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సిద్దిపేట అడిషనల్ డీసీపీ అడ్మిన్ సందెపోగు మహేందర్ మాట్లాడుతూ మహాత్మా బసవేశ్వరుడు 12వ శతాబ్దంలోనే కుల, మత, వర్ణ వ్యవస్థను రూపుమాపడానికి పునుకున్నారని తెలిపారు. ప్రభుత్వ అదేశాల మేరకు శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో ఈవో బాలాజీ శర్మ అధ్వర్యంలో బసవేశ్వర జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఐ చంద్రమోహన్, ఎఈవో శ్రీనివాస్, చంద్రశేఖర్, శ్రీనివాస్‌శర్మ, మల్లయ్య, ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, వీరశైవ లింగయాత్ సంఘ సభ్యులు మహదేవుని శ్రీనివాస్, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

**ఝరాసంగం మండలంలో...**


ఝరాసంగంలో బసవేశ్వర జయంతిని జరుపుకుంటున్న దృశ్యం

**ఝరాసంగం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లో ఆవివారం మహాత్మా బసవేశ్వర 890వ జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. బసవేశ్వర విగ్రహాలకు, చిత్ర పటాలకు పూజా కార్యక్రమాలు నిర్వహించి జయంతి ఉత్సవాలను ఉత్సాహంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో ఝరాసంగం సర్పంచ్ జగదీశ్వర్, బసవదళ్ అధ్యక్షులు ఎంపి శ్రీనివాస్ పాటిల్, బాధ్యులు సుజన్ పాటిల్, బొగ్గుల నాగన్న, ఎంపి జగదీశ్వర్, ఎంపి నాగన్న శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

**న్యాల్‌కల్ మండలంలో...**


రెవెన్యూ కార్యాలయంలో బసవ జయంతిని జరుపుకుంటున్న దృశ్యం

**న్యాల్‌కల్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లో ఆదివారం బసవేశ్వర జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఆయా గ్రామాల్లోని ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. న్యాల్‌కల్‌తో పాటు హద్నూర్, గుంజోటి, రాంతీర్థం తదితర గ్రామాల్లోని బసవేశ్వర ఆలయాల్లో అభిషేకం, డోలారోహణ కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని విగ్రహాలకు, చిత్రపటాలకు పూజలు నిర్వహించి ఉత్సవాలను ఉత్సాహ భరితంగా జరుపుకున్నారు. మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఎడ్ల బండిలో బసవేశ్వరరుడిని ప్రతిష్టించుకుని గ్రామంలోని పురవీధుల గుండా భజనలు చేస్తూ నిర్వహించిన ఊరేగింపు ఆకట్టుకుంది. హద్నూర్ గ్రామంలోని ఆలయంలో అభిషేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆలయానికి చేరుకున్న భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

**నర్సాపూర్‌లో...**

**నర్సాపూర్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** పట్టణంలో ఆదివారం వీరశైవ లింగాయత్ సమాజం అధ్వర్యంలో శ్రీ మహాత్మా బసవేశ్వర జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా నర్సాపూర్‌లోని శ్రీ మహాత్మా బసవేశ్వర విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి ఉత్సవాలను జరుపుకోగా ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శివాలయ పూజారి వీరప్పగురూజి మాట్లాడుతూ శ్రీ మహాత్మా బసవేశ్వరడుదు చిన్నతనం నుండే సమాజ సేవా కార్యక్రమాలను నిర్వహించాడని తెలిపారు. ఈమేరకు ప్రతి ఒక్కరు ఆయన చూపిన బాటలో పయనించాలని పేర్కొంటు ఆయన సమాజానికి చేసిన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో శివాలయ పూజారి వీరప్పగురూజి తో పాటు సంగమేశ్వర్.మల్లికార్జున్,శివకుమార్, శంకర్ వీర శైవ లింగాయత్ సమాజం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాబుజగ్జీవన్ రామ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంద కృష్ణ

**జహీరాబాద్ (కోహీర్), ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** బాబుజగ్జీవన్‌రామ్ విగ్రహాన్ని ఆదివారం నియోజకవర్గంలోని కోహీర్ మండలంలోని వెంకటాపూర్‌లో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుఉలు మందకృష్ణ మాదిగ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ ఉప ప్రధాన మంత్రిగా దేశానికి అందించిన సేవలను కొనియాడారు. జగ్జీవన్ రామ్ చూపిన బాటలో పయనించాల్సిన అసవరం ప్రతి ఒక్కరిపై ఉందని టిపిసిసి సేత వై నరోత్తం అన్నారు. కార్యక్రమంలో కోహీర్ మండల జడ్పీటిసి సభ్యులు జి రామ్‌దాస్, పిచేరాగడి సొసైటీ చైర్మన్ స్రవంతిరెడ్డి, వెంకటాపూర్ సర్పంచ్ రాజశేఖర్, ఎంపిటిసి సభ్యులు మల్లన్న, నాయకులు జ్ఞానరత్నం, ఎమ్మార్పీఎస్ నాయకులు అబ్రహాం మాదిగ, చిరంజీవి తదితరులు పాల్గొన్యాల్నారు.


జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మంద కృష్ణ మాదిగ

# పూర్వ విద్యార్థులు పాఠశాలకు చేదోడుగా ఉండాలి

### ఆడిటోరియం నిర్మాణానికి రూ. 4 కోట్లు
### ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు

**హుస్నాబాద్, ఏప్రిల్ 23,ప్రభాతవార్త**

హుస్నాబాద్ పూర్వ విద్యార్థుల కోరిక మేరకు యువతకు తగిన విద్యకు సంబందించిన కళాశాలను తీసుకొచ్చుకుందామని రాష్ట్ర ఆర్థిక,ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు హామీ ఇచ్చారు. ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల 75 సంవత్సరాలు వజ్రోత్సవేడులకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమాం పూర్వ విద్యార్థి కరీంనగర్ జాయింట్ కలెక్టర్ శ్యాంప్రసాద్‌లాల్ తండ్రి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన పైలాన్‌తోపాటు వజ్రోత్సవ సప్తహ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా విద్య రంగానికి అధిక నిధులు కేటాయిస్తున్న ఏకైక ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం అని అన్నారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే ఉద్దేశంతో 268 గురుకులాలు రాష్ట్రంలో ఉంటే వాటి సంఖ్యను 1 వెయ్యికి పెంచడంతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల విద్యను ప్రారంభించుకున్నామన్నారు. మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా వేలకోట్లు ఖర్చు పెట్టి పాఠశాలల్లో కావాల్సిన అవసరాలను పూర్తి చేసుకుంటున్నామన్నారు. జిల్లాకో మెడికల్ కళాశాలతో పాటు, అగ్రికల్చర్, హార్టికల్చర్, పశువర్థక, మత్స్య, ఉద్యానవనశాఖ, అటవీశాఖలో అడవులను కాపాడాలనే ఉద్దేశంతో ఫారెస్టు యూనివర్సిటీని సిఎం కేసీఆర్ ప్రవేశపెట్టారని చెప్పారు. రాష్ట్రంలో బిసి గురుకులాలు,మైనారిటి గురుకులాలు,సాంఘీక సంక్షేమ పాఠశాలలు,ట్రైబల్,విదేశాలలో చదువుకునే విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు ఇవ్వడంతో పాటు, రాష్ట్రంలోని అన్నిశాఖల ద్వార విద్యపై నిధులు ఖర్చు చేస్తున్నామని తెలిపారు.పశు సంవర్ధక శాఖ, మత్స్య పారిశామిక శాఖ, వ్యవసాయ కళాశాల, అడవుల సంరక్షణపై ఏరాష్ట్రంలో లేని విధంగా యూనివర్సిటీలను ఏర్పాటు చేసుకున్నామన్నారు. ఇక హుస్నాబాద్ పట్టణంలో రూ. 3, 4 కోట్లతో ఆడిటోరియం నిర్మించుకుందామని చెప్పారు. బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బండారు మనీల అదేపాఠశాలలో చదివి అదే పాఠశాలకు ప్రధానోపాధ్యాయులురాలు కావడం గొప్ప విషయమని అలాగే పాఠశాల పూర్వ విద్యార్థి శ్యాం ప్రసాద్‌లాల్ కరీంనగర్ అదనపు కలెక్టర్‌గా ఉదగడం సంతోషకరమైన విషయమన్నారు.పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి కొంత మొత్తం నిధిని సేకరించి వాటిని బ్యాంకులో ఫిక్స్ డిపాజిట్ చేసి వచ్చే వడ్డీ ద్వార మంచి ఫలితాలు సాధిస్తున్న విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ లాంటివి అందించాలని సూచించారు. పాఠశాలకు తనవంతు సహకారంగా రూ. 1 లక్ష, ఎమ్మెల్యే ద్వార రూ. 1 లక్ష, పూర్వ విద్యార్థులు అదనపు కలెక్టర్ రూ. 1 లక్ష, ఎక్సైజ్‌శాఖ డివిజనల్ స్థాయి అధికారి అయిలేని శ్రీనివాస్‌రెడ్డి రూ. 50 వేలు, కొండ లక్ష్మణ్ 25 వేలతో పాటు ఆయా బ్యాచ్‌లకు సంబందించిన పూర్వ విద్యార్థులు సైతం చేయూతనిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పాఠశాలపై సినీ గేయ రచయిత గడిపె మల్లేష్ పాడిన పాఠల సిడిని మంత్రి,ఎమ్మెల్యేలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీష్ కుమార్, ఎమ్ఎల్‌సి రఘోత్తంరెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్, ఆకుల రజితవెంకన్న, వైస్ చైర్మన్ అయిలేని అనిత శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ చైర్మెన్ ఎడబోయిన రజినితిరుపతిరెడ్డి,ఎంపిపి లకావత్ మానస సుభాష్, కౌన్సిలర్‌లు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు


ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

## అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కొంటాం
### -ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

**మెదక్ రూరల్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** అకాల వర్షాలతో తడిసిన తడిసిన ధాన్యం సైతం కొనుగోలు చేసి రైతులను ఆదుకుంటామని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. ఈ విషయంలో ఎవరూ ఆందోళన చెందరాదని రైతులకు సూచించారు. ఆదివారం మెదక్ మండలం పాతూర్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ దళారులను నమ్మి మోసపోవద్దని రైతులకు సూచించారు. ప్రభుత్వం మద్దతు ధర ఇస్తూ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తుందన్నారు. మద్దతు ధర ఏ-గ్రేడ్ రూ.2,060, బి-గ్రేడ్ రూ.2,040 ఇస్తుందన్నారు. అకాల వర్షానికి వరి ధాననయం తడిసి పోగా ధాన్యాన్ని ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి పరిశీలించారు. రైతులు అధైర్య పడొద్దని, నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆత్మ కమిటీ చైర్మన్ అంజాగౌడ్, మెదక్ పీఏసీఎస్ చైర్మన్ హన్మంత్‌రెడ్డి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కిష్టయ్య, హవేళిఘనపూర్ మండల పార్టీ అధ్యక్షులు సీహెచ్. శ్రీనివాస్‌రెడ్డి, సొసైటీ డైరెక్లర్లు, నాయకులు బాలయ్య, సత్యవర్ధన్‌రావు, యాదగిరి, గ్రామ ప్రజలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మె కొనసాగించే కార్మికులపై ఎస్మా చట్టం

**తాండూరు, ఏప్రిల్ 23, ప్రభాతవార్త :** విద్యుత్ వినియోగదారులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని వికారాబాద్ జిల్లా సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ జయరాజ్ తెలిపారు. విద్యుత్ సంస్థలో వివిధ స్టేషన్ ఆపరేటర్లు, ఓఅండ్ఎం విభాగంలో పనిచేస్తున్న హెచ్-82 ఆర్టిజన్స్ యూనియన్ కార్మికులు ఈనెల 25నుండి వారి సమస్యలపై సమ్మె కొనసాగిస్తామని ప్రకటించడం జరిగిందన్నారు. జిల్లాలో ఉన్న విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించాలని సూచించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఉంటే దగ్గరలోని విద్యుత్ స్టేషన్ అధికారులకు తెలియజేయాలని తెలిపారు. అదేవిదంగా ఎవరైనా వ్యక్తులు విద్యుత్ సబ్‌స్టేషన్‌ల దగ్గర, ట్రాన్స్ ఫార్మర్ల దగ్గర, విద్యుత్ లైన్ల దగ్గర సమస్యలు సృష్టించే అవకాశం ఉందని అన్నారు. అలాంటి కార్యక్ర మాలకు పాల్పడే వారిపై, కృత్రిమంగా విద్యుత్ సరఫరా లేకుండా చేయాలని ప్రయత్నిం స్తున్నట్లు తెలిస్తే దగ్గరలోని విద్యుత్ అధికారులకు, పోలీసులకు సమాచారం అందించాలని సూచించా రు. సమస్యలు సృష్టించేవారి ఫోటోలో, వీడియేలు తీసి అధికారులకు షేర్ చేయాలని కోరారు. సమ్మె కొనసాగించే ఆర్టిజన్ కార్మికులపై ఎస్మా చట్టం అమల్లోకి వస్తుందని తెలిపారు. అదేవిదంగా సమ్మెలో భాగంగా హెచ్-82 ఆర్టిజన్స్ సబ్‌స్టేషన్ ఆపరేటర్ల స్థానంలో ప్రత్యేకంగా డిపార్ట్‌మెంట్ వారిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని వెల్లడించారు. వినియోగదారులు విద్యుత్ సమస్యలుంటే ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబర్ 9493193177, 9491441225ఫోన్‌కు ఫిర్యాదు చేయవచ్చుని సూచించారు.

### పార్టీ పటిష్టత కోసం కృషి చేయాలి

**జిల్లెడు చౌదరిగూడ, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషి చేయాలని ఆ పార్టీ జిల్లెడు చౌదరిగూడ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు అన్నారు. ఆదివారం మండలంలోని ఎదిర గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ గ్రామ కమిటీని ఏకగ్రీవంగ ఎన్నుకున్నారు. ఎస్సీ సెల్ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా దానపుల కార్తీక్, ఉపాధ్యక్షుడిగా దనపుల రాజ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా శేఖర్, వర్కింగ్ ప్రసిడెంట్‌గా రాపోల్ రవితేజ, కార్యవర్గ సభ్యులుగా ప్రభాకర్, భాను, హారికృష్ణ, శ్రీను, చెన్నయ్యలను ఎన్నుకున్నారు.


ఆర్థిక సహాయం అదజేస్తున్న దృశ్యం

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**పటాన్‌చెరు, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** జిన్నారం మండలం రాళ్లకత్వ గ్రామంలోని తండాలో నివసిస్తున్న కమలమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా స్థానిక నాయకుల ద్వారా సమాచారం తెలుసుకున్న నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్‌గౌడ్ బాధిత కుటుంబానికి 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు పొట్ట సుధాకర్, వార్డు సభ్యులు సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బబ్లు శ్రీనివాస్, బాలరాజు, శంకరయ్య, శ్రీరాములు, వెంకటేష్, సాంబయ్య, మస్తార్, భాస్కర్, జనక్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ తెలంగాణ పార్టీలోకి పలువురి చేరిక


వైఎస్ఆర్ తెలంగాణ పార్టీలో చేరిన పలువురు

**పెద్దశంకరంపేట, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఆరెపల్లి గ్రామానికి చెందిన పలువురు ఆదివారం వైఎస్ఆర్ తెలంగాణ పార్టీలో చేరారు. నారాయణఖేడ్ నియోజకవర్గం అసెంబ్లీ ఇంచార్జి, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బాపు మలిశెట్టి వీరికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆరెపల్లికి చెందిన తుకారాం, శంకర్, శివకుమార్, శివకుమార్, దత్తు, కుమార్, లక్ష్మణ్, మహేష్, రామకృష్ణ, మాణిక్‌రావు, మల్లేష్, శ్రీకాంత్, దుర్గయ్య తదితరులు వైఎస్ఆర్ తెలంగాణ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ నారాయణఖేడ్ నాయకులు గోవింద్ యాదవ్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ పూలే జన జాతరను జయప్రదం చేయండి

**నర్సాపూర్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** ఈ నెల 28 న మెదక్ పట్టణంలోని ద్వారకా గార్డెన్‌లో నిర్వహించే అంబేద్కర్, పూలే జన జాతరను జయప్రదం చేయాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం మెదక్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బైల్సాటి గణేశ్, సంగమేశ్వర్ టెంకటి లు పిలుపునిచ్చారు. ఆదివారం నర్సాపూర్‌లోని పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ మనువాదాన్ని ప్రతిఘటించేందుకు, రాజ్యాంగాన్ని పరిరక్షించుకునేందుకు ప్రతి ఒక్కరు సిద్ధం కావాలని వారన్నారు.పూలే అంబెద్కర్ ఆశయసాధన కోసం, ప్రజలను చైతన్యవంతం చేసేందుకు కులవివక్ష పోరాట సంఘం కృషి చేస్తుందని తెలిపారు.అంబెద్కర్, పూలే జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఈ నెల 28 న మెదక్ పట్టణంలో జనజాతర కార్యమ్రాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. జనజాతర కార్యక్రమానికి కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి స్కీలాబ్‌బాబు, వాగ్గేయకారుడు జయరాజ్ ఇతర ప్రముఖులు వస్తు న్నట్లు తెలిపారు. కార్యక్రమానికి దళితలందరు కులవివక్ష పోరాట సంఘం నాయకులు కార్యకర్తలు అదిక సంఖ్యలో తరిలి వచ్చి జయప్రతం చేయాలని వారు కోరారు.

## ప్రేమతత్వం, సమానత్వం ప్రబోధించిన బస్వేశ్వరుడు

**కొందుర్గు, ఏప్రిల్ 22, (ప్రభాతవార్త) :** ప్రేమతత్వం, సమానత్వం బసవతత్వం ప్రబోధించిన మహాత్ముడు బసవేశ్వరుడని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. ఆదివారం బసవేశ్వర జయంతి సందర్భంగా కొందుర్గులో స్థానిక వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్‌త కలిసి బసవేశ్వర విగ్రహానికి పూలమా లలు వేసి ఆయన జాతికి అందించన అంశాలను వివరించారు.

# బిఆర్ఎస్ ప్లీనరీ సమావేశాన్ని విజయవంతం చేయాలి

**పెద్దశంకరంపేట, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:**

ఈ నెల 25న నారాయణఖేడ్‌లో జరిగే నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ ప్లీనరీ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ జంగం శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మురళీ పంతులు అన్నారు. ఆదివారం స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల బీఆర్ఎస్ నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 27న బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని పార్టీ అధ్యక్షులు కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డిల ఆదేశాల మేరకు ఈ నెల 25న నారాయణఖేడ్‌లోని జజుల్పూర్ హాల్‌లో బీఆర్ఎస్ నారాయణఖేడ్ నియోజకవర్గ ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశానికి పార్టీ శ్రేణులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలిరావాలన్నారు. ఈ నెల 25న ఉదయం మండలంలోని అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ జెండా ఎగురవేయాలని సూచించారు.


మాట్లాడుతున్న ఎంపీపీ జంగం శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మురళీ పంతులు

రోజంగా పండుగలా సభ నిర్వహించుకుందామన్నారు. ఈ సభలో బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో సాధించిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు వివరించ నున్నట్లు తెలిపారు. ఈ ప్లీనరీ సమావేశానికి పెద్దశంకరంపేట మండల నుంచి ఎక్కువ సంఖ్యలో ప్రజాప్రతినిధులు, గ్రామ స్థాయి అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలన్నారు. ఈ కార్యనరకమంలో వైస్ ఎంపీపీ లక్ష్మీ రమేష్, మండల రైతుబంధు అధ్యక్షులు సురేష్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు వేణుగోపాల్‌గౌడ్, సుభాష్‌గౌడ్, వెంకట్‌రెడ్డి, కుంట్ల రాములు, పున్నయ్య, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.


అమిత్‌షా సభకు తరలి వెళ్తున్న నాయకులు

## అమిత్‌షా సభకు తరలిన బిజెపి నాయకులు

**పెద్దశంకరంపేట, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** చేవెళ్లలో నిర్వహిస్తున్న కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా బహిరంగ సభకు పెద్దశంకరంపేట మండల బీజేపీ అధ్యక్షులు కోణం విఠల్ ఆధ్వర్యంలో ఆదివారం మండల బీజేపీ నాయకులు తరలి వెళ్లారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. బూత్ స్థాయి వరకు పార్టీని పటిష్టం చేయడంతో పాటు కార్యకర్తలు, నాయకులు, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించాలన్నారు. బూరుగుపల్లి మాజీ సర్పంచి కాశీరాం, బీజేపీ నాయకులు దమ్ము సాయిలు, దిలీప్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానలు తదితరులు తరలి వెళ్లారు.

## రాజ్యాధికారం దిశగా ముదిరాజ్‌లు ఉద్యమించాలి
### నాచారం ఆలయ మాజీ చైర్మన్ యాదగిరి


నియామకం పత్రాలను అందిస్తున్న దృశ్యం

**జగదేవాపూర్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త :** ముదిరాజ్‌లు రాజ్యాధికార కోసం ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని నాచారం అలయ మాజీ చైర్మన్ కొట్టాల యాదగిరి, జగదేవాపూర్ మండల అధ్యక్షులు రాగుల రాజు అన్నారు. అదివారం అంతాయగూడ గ్రామంలో మండల యూత్ అధ్యక్షులు హేమ సురుష్ అధ్వర్యంలో ముదిరాజ్ నూతన కమిటీ ఎన్నిక కావడంతో గ్రామ ముదిరాజ్‌లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనాభాలో అత్యధిక శాతం ఉన్న ముదిరాజ్‌లకు చట్ట సభల్లో జనాభా ప్రాతిపదికన సీట్లను కేటాయించాలన్నారు. గ్రామ గ్రామాన ముదిరాజ్ లు ఏకమై ఆ దిశగా ఉద్యమించాలన్నారు. ముదిరాజ్‌లకు ప్రభుత్వం ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటుచేయాలన్నారు.రాబోయే ఎన్నికల్లో ముదిరాజ్‌ల సత్తా చాటలన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ ముదిరాజ్ అధ్యక్షులుగా మహేందర్, యువజన అధ్యక్షులుగా క్యాసారం నర్సింలును ఏకగ్రీవంగాఎన్నుకున్నారు.అనంతరం వారికి నియామకం పత్రాలను అందజేశారు. నూతనంగా ఎన్నికైన వారిని శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ముదిరాజ్ సంఘం ప్రతినిధులు తీగుల్ల సత్యం, కొన్నె జయమ్మ, అన్నబోయిన లక్ష్మణ్, బలరాం, లింగాల పరమేశ్వర్, పిట్లల నర్సింలు, చంద్రశేఖర్, శ్రీనివాస్, రంజిత్ పాల్గొన్నారు.

## చిరిగిన గన్నీ బస్తాలు...


లారీలో వచ్చిన చిరిగిన గన్నీ బస్తాలు

**చిన్నశంకరంపేట, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** సొసైటి ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి ధాన్యాన్ని సేకరిస్తారు నిర్వాహకులు. ధాన్యం తరలించడానికి గన్నీ బస్తాలు కీలకం. బస్తాకు కన్నంపడి ధాన్యం పోతే రైతన్న తీవ్రంగా నష్టపోతాడు. ఆదివారం మండల పరిధి మడూర్ సొసైటి కేంద్రానికి చిరిగిన గన్నీ బస్తాల లారీ వచ్చింది. రైతులు గన్నీ బస్తాలను పరిశీలించగా బస్తాలు అన్ని చిరిగిపోయాయి. ఈ విషయాన్ని మడూర్ సొసైటి చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా లారీలోని బస్తాలను పరిశీలించి తిరిగి వెనక్కి పంపించారు. మరో రెండు రోజుల్లో కొత్తవి వచ్చేలా ఏర్పాట్లు చేస్తామని, రైతులు ఎవరూ ఆందోళన పడవద్దని తెలిపారు.

## దళిత సంఘం నాయకుడికి సత్కారం


చిన్నశంకరంపేటలో మురళిని సన్మానిస్తున్న దృశ్యం

**చిన్నశంకరంపేట,ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మెదక్ పట్టణంలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మండల పరిధి రుద్రారం గ్రామానికి చెందిన దళిత సంఘం జిల్లా నాయకుడు మురళిని దళితరత్న అవార్డును అందించి సత్కరించారు. ఈ సందర్భంగా ఆదివారం చిన్నశంకరంపేట పట్టణంలో వివిధ ఉపాధ్యాయ సంఘం నాయకులు మురళిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోచయ్య, వేణుమాధవ్, సత్యనారాయణ, సిద్దిరాములు, డప్పు నర్సింలు, ఎడ్ల కిష్టయ్య, ఆకుల సంపత్, ఉదయ్ కుమార్, మధు తదితరులున్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదానం

**నర్సాపూర్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:.**

అక్షయ తృతీయ పర్వదినం ను పురస్కరించుకొని నర్సాపూర్ పట్టణంలోని బస్టాండ్ సమీపంలో గల ఓ భవనంలో నర్సాపూర్ ఆర్యవైశ్య సంఘం అధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అక్షయ తృతీయ రోజున అన్నదాన ం చేస్తె ఎంతో పుణఫలమని బావించి న ఆర్యవైశ్యసంఘం అధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ అన్నదాన కార్యక్రమంలో పలువురు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు,. ఈకార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు పైడి శ్రీధర్‌గుప్త,ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఇమ్మడి శ్రీనివాస్,నాయకులు రేఖ వెంకటేశంగుప్త, నోముల శ్రీనివాస్‌గుప్త,మల్లేషంగుప్త, నవీన్‌గుప్త, ఓంకార్ గుప్త,హరీష్‌గుప్త, ఇమ్మడి విశ్వనాథంగుప్త,చీల కృష్ణమూర్తి గుప్త,భైరవ్‌గుప్త తదితర ఆర్యవైశ్య సంఘం సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.


అన్నదానం నిర్వహిస్తున్న నర్సాపూర్ ఆర్యవైశ్య సంఘం నాయకులు



చీకూర్తిలో బసవేశ్వరుడి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

## చీకూర్తిలో బసవేశ్వరుడి విగ్రహావిష్కరణ

**న్యాల్‌కల్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** మండలంలోని చీకూర్తి గ్రామంలో ఆదివారం విశ్వగురువు మహాత్మా బసవేశ్వరుడి విగ్రహాన్ని ఆవిష్కరించారు. గ్రామంలో కొత్తగా ఏర్పాటు చేసిన విగ్రహాన్ని వీరశైవ లింగాయత్ సమాజ్ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. విశ్వగురువు బహాత్మా బసవేశ్వరుడు సమాజ ఉన్నతికి, మహిళల ఆదరణకు చేసిన త్యాగాలను, రచించిన వచనాలను ఈ సందర్భంగా వక్తలు గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో మండల వీరశైవ లింగాయత్ సమాజ్ గౌరవ అధ్యక్షులు గార్లపల్లి శివరాజ్ సమాజ్ భాధ్యులు మాతంశెట్టి రాజ్‌కుమార్, శరణప్ప, హోతి నాగిశెట్టి, జి మల్లికార్జున్, జి మనోహర్, డి రమేష్, జి.రమేష్, వై.భూమ్‌రెడ్డి, బి శ్రీనివాస్‌రెడ్డి, పపీర్‌రెడ్డి, కె మోహన్‌రెడ్డి, రవి, సంతోష్‌రెడ్డి పాల్గొన్నారు.

## సొసైటీ చైర్మన్‌ను సన్మానించిన ఎమ్మెల్యే



ఇప్పేపల్లి సొసైటీ చైర్మన్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

**జహీరాబాద్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** ఇప్పేపల్లి సొసైటీ చైర్మన్‌గా ఎన్నికైన దాసరతి వచ్చేందర్‌ను ఆదివారం ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో న్యాల్‌కల్ ఎంపిపి అధ్యక్షులు అంజమ్మ, బిఆర్ఎస్ మొగుడంపల్లి, జహీరాబాద్, కోహీర్ మండలాల అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, రాములుయాదవ్, నర్సింలుయాదవ్, పట్టణ అధ్యక్షులు సయ్యద్ మోహియోద్దిన్, నాయకులు, ప్రజాప్రతినిధులు నారాయణయాదవ్, బంగారి సురేష్, రాజు, నర్సింహులు, విజయ్‌కుమార్, ఇజ్రాయిల్ బాబి, సత్యం ముదిరాజ, తట్టు నారాయణయాదవ్, పర్వేజ్, తీమోతి, రాంచందర్, అబ్రహం, విల్సన్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## డీలక్స్ బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే



జహీరాబాద్‌లో డీలక్స్ బస్సు ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

**జహీరాబాద్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** జహీరాబాద్ డిపో నుంచి హైదరాబాద్‌కు టూ స్టాప్‌లో వెళ్లే డీలక్స్ బస్సు ను ఆదివారం ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్‌రావు మాట్లాడుతూ జహీరాబాద్‌ను హైద్రాబాద్‌కు వెళ్లే ప్రయాణికులు తమ సమయాన్ని సద్వినియోగం చేసుకునందుకు డీలక్స్ బస్సులు ప్రయాణించాల్సి ఉంటుందన్నారు. జహీరాబాద్ నుంచి హైద్రాబాద్ వరకు కేవలం రెండు స్టాపుల్లో మాత్రమే బస్సు ఆగుతుందని, దీంతో ప్రయాణీకులు సమయం ఆదా అవుతుందన్నారు. కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, ఆర్టీసి రీజనల్ మేనేజర్ ఎం సుదర్శన్, డిపో మేనేజర్ రజని కృష్ణ, ఆర్టీసి సిబ్బంది, బిఆరఎస్ నాయకులు పాల్గొన్నారు. డిపోలో డీలక్స్ బస్సు ను ఎమ్మెల్యే మాణిక్‌రావు కొంత దూరం తోలి అందరికి ఆశ్చర్య పరిచారు.

## 25న నారాయణ్‌ఖేడ్ ప్లీనరీని విజయవంతం చేద్దాం



మాట్లాడుతున్న బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగారాం

**కంగ్టి, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** ఈ నెల 25వ తేదీన నిర్వహించనున్న నారాయణఖేడ్ ప్లీనరీ సమావేశాన్ని బిఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షులు ఎస్‌కె గంగారాం పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ప్లీనరీ సమావేశానికి ముఖ్య అతిథిగా నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. హెచ్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఉదయం 11 గంటలకు నిర్వహించే కార్యక్రమానికి బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్లీనరీని జయవంతం చేయాలని సూచించారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**నాగల్‌గిద్ద, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** మండలంలోని మోర్గి గ్రామ చౌరస్తాలో చలివేంద్రాన్ని ఆదివారం నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల శివారులో చలి వేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని నిర్వాహకులను కొనియాడారు. కార్యక్రమంలో ఎంపిడిఓ రాజశేఖర్ కవ లాస్, ఎంపిపి అధ్యక్షులు మోతీబాయి రాథోడ్, జడ్పీటిసి సభ్యులు రాజు రాథోడ్, మంవడల బిఆర్ఎస్ అధ్యక్షులు పండరి, ఆత్మకమిటి డైరెక్టర్ నాగిశెట్టిపాటిల్, నాయకులు, ప్రజాప్రతినిధులు విజయ్‌కుమార్, ప్రేమ్‌కుమార్, భీమన్న తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ అభ్యున్నతికి పాటుపడదాం

**-బిఆర్ఎస్ శ్రేణులకు అధ్యక్షుల సూచన**

**పుల్కల్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** పార్టీ అభ్యున్నతికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు విజయ్‌కుమార్ సూచించారు. ఆదివారం లాల్‌సింగ్ నాయక్ తండాల్లో పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశాన్ని ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ ఆదేశాల మేరకు నిర్వహించారు. పార్టీ అభ్యున్నతనికి మూడవసారి బిఆర్ఎస్ రాష్ట్రంలో హ్యాట్రిక్ సాధించేలా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపిపి అధ్యక్షులు విజయ్ భాస్కర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ గిరిధర్, ఎంపిటిసి సభ్యులు సుశీల జైసింగ్, బిఆర్ఎస్‌వి నాయకులు దినేష్ నాయక్, బిఆర్ఎస్ నాయకులు పాండు, పవన్, రాములు, రతన్, మురహరి, సేవ్య చంద్రియా, పండు, నాణ్య రవి, దేవిసింగ్ తదితరులు పాల్గొన్నారు.



లాల్‌సింగ్‌నాయక్ తండాలో బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశం దృశ్యం



బసవ జయంతివేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి



దోసపల్లిలో బసవ జయంతిఉత్సవాల్లో పాల్గొన్న భక్తులు



నాగల్‌గిద్దలో జయంతిలోపాల్గొన్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి



చౌటకూరు తహసీల్దార్ కార్యాలయంలో...

# బసవేశ్వరుని అడుగు జాడల్లో నడుచుకోవాలి

**నారాయణఖేడ్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** నారాయణఖేడ్ పట్టణంతో పాటు ఆయా గ్రామాల్లో బసవేశ్వర 890వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీవిశ్వగురు జనత్ జ్యోతి మహాత్మా బసవేశ్వర అడుగుజాడల్లో నడుచుకోవాలని ఎమ్మెల్యే ఎం.భూపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం నారాయణఖేడ్ పట్టణంలోని బసవేశ్వర చౌక్‌వద్దగల బసవేశ్వరుని విగ్రహానికి ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి పూలమాలలు వేశారు.అనంతరం ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ బసవేశ్వర అడుగుజాడల్లో నడుచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎఎంసి వైస్ చైర్మన్ విజయ్‌బుజ్జీ, అభిషేక్ శెట్కార్, రవీందర్‌నాయక్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు లయాక్, పార్టీ పట్టణ అధ్యక్షులు నగేష్, అనంతసాగర్ సర్పంచ్ రాజు, దోసపల్లి సర్పంచ్ సంజీవులు, కొమ్ము శేఖర్, పారిశెట్టి, భూమయ్య పాల్గొన్నారు.

**మనూర్ మండలంలో...**

**మనూర్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లో ఆదివారం మహాత్మా బసవేశ్వర 890వ జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రమైన మనూర్‌తో పాటు మండలంలోని దోసపల్లి, మైకోడ్, తోర్నాల్, బాదల్‌గావ్ తదితర గ్రామాల్లో బసవేశ్వర విగ్రహాలకు, చిత్ర పటాలకు పూజా కార్యక్రమాలు నిర్వహించి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. గ్రామాల్లో బసవేశ్వర ఊరేగింపు కార్యక్రమాలు భజనలు చేస్తూ, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ఊరేగింపు నిర్వహించారు.ఆయా గ్రామాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

**నాగల్‌గిద్ద మండలంలో...**

**నాగల్‌గిద్ద, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లో ఆదివారం మహాత్మా బసవేశ్వర 890వ జయంతి ఉత్సవాలను భక్తి శ్రద్దలతో ఘనంగా జరుపుకున్నారు. నాగల్‌గిద్దలో జరిగిన జయంతి ఉత్సవాల్లో ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి పాల్గొని బసవేశ్వర చిత్రపటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో బసవన్న విగ్రహాలకు, చిత్ర పటాలకు పూజలు నిర్వహించి జయంతి ఉత్సవాలను ఉత్సాహంగా జరుపుకున్నారు. ఆయాకార్యక్రమాల్లో ఎంపి డిఓ రాజశేఖర్ కవ్‌లాస్, ఎంపిపి అధ్యక్షులు మోతీబాయి రాథోడ్, జడ్పీటిసి సభ్యులు రాజు రాథోడ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పండరి, ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగిశెట్టిపాటిల్, నాయకులు, ప్రజాప్రతినిధులు విజయ్ కుమార్, ప్రేమ్‌కుమార్, భీమన్న పాల్గొన్నారు.

**కంగ్టి మండలంలో...**

**కంగ్టి, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** మండలంలోని ఆయాగ్రామాల్లో ఆదివారం విశ్వగురువు మహాత్మా బసవేశ్వర జయంతి ఉత్సవాలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఆయా గ్రామాల్లోని బసవన్న విగ్రహాలకు, చిత్రపటాలకు పూజలు నిర్వహించారు. కంగ్టి తోపాటు నాగూర్(క),తడ్కల్ తదితర గ్రామాల్లో జయంతి ఉత్సవాలను ప్రజలు ఉత్సాహంగా జరుపుకున్నారు. జయంతిని పురస్కరించుకుని అన్నదానం నిర్వహించారు.

**చౌటకూరు మండలంలో...**

**చౌటకూరు, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లో ఆదివారం మహాత్మా బసవేశ్వర జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. చౌటకూరులోని రెవిన్యూ కార్యాలయంలో బసవేశ్వర చిత్రపటానికి అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పూజా కార్యక్రమాలు నిర్వహించి ఉత్సవాలను ఉత్సాహభరితంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు చౌకంపల్లి శివకుమార్, ఉపాధ్యక్షులు మల్లారెడ్డి, గ్రామ అధ్యక్షులు ప్రభు లింగం గౌడ్, గ్రామ సర్పంచ్ వీరమణి మొగులయ్య, ఎస్ఎంసి చైర్మన్ సత్యగౌడ్, నాయకులు, ప్రజాప్రతినిధులు మల్లికార్జున్‌గౌడ్, గాండ్ల శ్రీనివాస్, ఆర్ఐ నాగరాజు, వీరశైవ లింగాయత్ సమాజ్ బాధ్యులు పాల్గొన్నారు.

**రామచంద్రాపురంలో...**

**రామచంద్రాపురం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:**



కంగ్టిలో బసవేశ్వర విగ్రహానికి పూజలు నిర్వహించిన దృశ్యం

విశ్వగురువు మహాత్మా బసవేశ్వరుడి బోధనలు ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని బీరంగూడ చౌరస్తాలో ఆదివారం బసవేశ్వర జయంతిని పురస్కరించుకుని బసవేశ్వరుడి విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బసవేశ్వరుడు చూపిన మార్గంలో పయనించాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు పుష్పనగేష్, సింధు ఆదర్శ్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య యాదవ్, కౌన్సిలర్ నవనీత జగదీశ్వర్, నాయకులు పరమేశ్ యాదవ్, వీరశైవ లిలంగాయత్ సమాజ్ బాధ్యులు పాల్గొన్నారు.



ఈటెల రాజేందర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

## సిద్దిపేటలో ఈటెల దిష్టిబొమ్మ దహనం

**సిద్దిపేట రూరల్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త :** టిపిసిసి అధ్యక్షులు, ఎంపి రేవంత్‌రెడ్డిపై బిజెపి ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ చేసిన అనుచిత వ్యాఖ్యాలను వెంటనే వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు బొమ్మల యాదగిరి, ముద్దం లక్ష్మీ, ఎం.డి.ఇమామ్(అత్తు)లు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో ఆదివారం మునుగోడు ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీకి డబ్బులు ఇచ్చిందని చేసిన ఈటెల రాజేందర్ చేసిన తప్పుడు అరోపణలను నిరసిస్తూ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో అయన దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో రాజేందర్‌కు, బిజెపికి ప్రజలే గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. బిజెపి అంటేనే అబద్దాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తుందన్నారు. మతతత్వ పార్టీయైన బిజెపిని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడ ం ఖాయమన్నారు. రాష్ట్రంలో బిజెపి ఎన్ని జిమ్మిక్కులు చేసిన ప్రజలు అదరించరని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు అంజయ్య. సరోజని,లలిత, లక్ష్మీ, స్రవంతి, రజిని, శ్యామల, లక్ష్మీ, బిక్షపతి, గయాజుద్దీన్, పావని, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## ఝరాసంగంలో శ్రీశతచండి యాగం

**-పాల్గొన్న భక్తులు, నాయకులు**

**ఝరాసంగం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయంలో శ్రీశతచండి మహాయాగం పూజా కార్యక్రమాలు ఘనంగా కొనసాగుతున్నాయి. మహోత్సవాల్లో భాగంగా 3వ రోజైన ఆదివారం కేతకి సమేత పార్వతీ దేవి మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, ఆవహిత దేవత పూజ, గనపతి పూజ, పుణ్యాహవాచనం, ఆగ్ని ప్రతిష్ఠ, చండీ ఆహ్వానం, నవరస మంత్రం, మహ పూర్ణాహుతి, సుమాసిని కుమారి పూజ, యోగిని బాలి వైభవంగా నిర్వహించారు. పూజా ముగింపు కార్యక్రమాలకు కేతకి ఆలయ కమిటి చైర్మన్ నీల వెంకటేశం, బర్దీపూర్ ఆశ్రమ పీఠాధిపతి అవదూతగిరి మహారాజ్, ఆలయ ఇఓ శశిదర్, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు జగదీశ్వర్, ఆయా పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు నర్సింహులు పాటిల్, ఆలయ కమిటి బాధ్యులు ఎంపి నాగన్న, లక్ష్మయ్య, నారాయణరెడ్డి, సంగన్న ముదిరాజ్, సిద్దనన పాటిల్, మల్లికార్జున్‌పాటిల్, నీల రాజేశ్వర్‌గుప్తా, రమేష్ పాల్గొన్నారు.



ఝరాసంగంలో కొనసాగుతున్న శ్రీశతచండి యాగం దృశ్యం



బసవజయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యాలు

## ఆదర్శ ప్రాయుడు బసవేశ్వరుడు

**టేక్మాల్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** మండలంలో బొడ్మట్‌పల్లి, టేక్మాల్‌ల్లో ఆదివారం శ్రీమహాత్మా బసవేశ్వరుని 890వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహాని పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ 12వ శాతాబ్దంలో కర్ణాటక రాష్ట్రంలో అవతరించిన బసవేశ్వరుడు గొప్ప దార్శనికుడని, కుల మత వర్ణ లింగ వివక్షలులేని సమ సమాజ స్థాపనకు కృషి చేసిన సమాతా మూర్తి అని అభివర్ణించారు. భారతీయ ఆత్యాత్మిక ప్రపంచంలో వీరశైవం స్థాపించి మతాన్ని విప్లవీకిరించారన్నారు. ఈ కార్యక్రమంలో టేక్మాల్‌లో శివప్ప, రమేష్ వీరప్ప, కిశోర్, సాగర్, అనిల్, సంతోష్‌లతో ఆయా పార్టీల నాయకులు అవినాష్, భాస్కర్ సుప్రజ, సిద్దయ్య, రవి, సేవలాల్, సుధాకర్, రమేష్, బొడ్మట్‌పల్లిలో వీరశైవ లింగాయత్ సంఘం అధ్యక్షులు నర్సప్ప, సభ్యులు నాగప్ప, వినోద్ కుమార్ వీరప్ప, ఈశ్వరప్ప, రవీంధర్, నర్సప్ప,వీరయ్య స్వామి, శ్రావణ్‌కుమార్, సాయి, గంగాధర్, వీరభద్రప్ప, విజయ్‌కుమార్, చంద్రప్ప, శివకుమార్, ధనుంజయగౌడ్, రాజేష్‌గౌడ్, డాకయ్య, శ్రీనివాస్, మొగులయ్య, పోచయ్యలతో పాటు తదితరులున్నారు.

## ఘనంగా బసవేశ్వర జయంతి ఉత్సవాలు



బసవేశ్వర జయంతి ఉత్సవాలు జరుపుకుంటున్న దృశ్యం

**సదాశివపేట, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** మహాత్మా బసవేశ్వర 890వ జయంతి ఉత్సవాలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. బసవేశ్వర విగ్రహాలకు, చిత్ర పటాలకు పూజా కార్యక్రమాలు నిర్వహించి ఉత్సవాలను ఉత్సాహభరితంగా జరుపుకున్నారు. ఉత్సవంలో ఆత్మకూర్ నాగేష్ పాల్గొని బసవన్నకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ బసవేశ్వరుడు చేసిన సేవలను కొనియాడారు. 12వ శతాబ్దంలోనే బసవేశ్వరుడు కుల, వర్ణ వివక్షను రూపుమాడానికి, కులాంతర వివాహాలను ప్రోత్సహించేందుకు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. సంగారెడ్డి జిల్లాలో నారాయణఖేడ్ ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు బసవేశ్వరుడి నామకరణం చేసిన ముఖ్యమంత్రి కేసిఆర్ తీరును కొనియాడారు. కార్యక్రమంలో వీరశైవ లింగాయత్‌లు, ఆయా పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న విఓఏల సమ్మె

**న్యాల్‌కల్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లో ఇందిరా క్రాంతి పథకం విఓఏల నిరవధిక సమ్మె ఆదివారంతో 7వ రోజుఉకు చేరుకుంది. తమ న్యాయమైన 9 డిమాండ్ సాధన కోసం విఓఏలు టెంట్ వేసుకుని సమ్మె నిర్వహిస్తున్నారు. తమ న్యామైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో విఓఏల సంఘం కార్యదర్శి నాగేందర్, విఓఏలు పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రసమయి

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**ఎమ్మెల్యే రసమయి బాలకిషన్**

**బెజ్జంకి, ఏప్రిల్ 23, ప్రభాతవార్త :** ప్రభుత్వ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. అదివారం మండల పరిధిలోని చీలాపూర్, మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతులు దళారులను నమ్మిమోసపోవద్దని ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్ముకొని మద్దతు ధరపొందాలన్నారు. అలాగే మండల పరిధిలోని గుండారం, చీలాపూర్‌పల్లి, పోతారం, బెజ్జంకి, దాచారం, తోటపల్లి, దేవక్కపల్లి గ్రామాల్లో పర్యటించి కళ్యాణలక్ష్మీ పథకం లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో ఎంపిపి లింగాల నిర్మల, జడ్పీటిసి కనగండ్ల కవిత, ఎఎంసి చైర్మన్ కచ్చు రాజయ్య, కో-అప్షన్ సభ్యులు పాకాల మహిపాల్‌రెడ్డి, సర్పంచ్ రాగుల మొండయ్య, ఎపిఎం నర్సయ్య, ఎఎంసి డైరెక్టర్ దీటిరాజు, నాయకులు లక్ష్మణ్, తిరుపతి, దేవయ్య, అయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## పార్టీ ఇన్సూరెన్స్ చెక్కును అందచేసిన ఎమ్మెల్యే

**జహీరాబాద్(కోహీర్), ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** కోహీర్ మండలంలోని సజ్జాపూర్ గ్రామానికి చెందిన బడంపేట్ ధయాకర్ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు బిఆర్ఎస్ ఇన్సురెన్స్ చెక్కును ఆదివారం పంపిణి చేశారు. పార్టీలో క్రీయశీల సభ్యత్వం గల దయాకర్ ఇటీవల ప్రమాదంలో తిరిగిరాని లోకాలకు చేరిపోయారు. పార్టీలో సభ్యత్వం ఉన్న వారికి బిఆర్ఎస్ ఇన్సురెన్స్ కింద 2 లక్షల రూపాయలను అందిస్తోంది. ఇందులో భాగంగా దయాకర్ కుటుంబ సభ్యులు 2 లక్షల ఇన్సురెన్స్ చెక్కును అందచేశారు. కార్యక్రమంలో కోహీర్, జహీరాబాద్ మండలాల బిఆర్ఎస్ మండల అధ్యక్షులు నర్సింలు యాదవ్, రాములు యాదవ్, బడంపేట రాచన్నస్వామి ఆలయ కమిటి చైర్మన్ రాజు స్వామి, గ్రామ సర్పంచ్ నర్సింహులు, నాయకులు ఇజ్రాయిల్ బాబి పాల్గొన్నారు.

## అంబలి కేంద్రం ప్రారంభం

**సిద్దిపేట రూరల్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త :** వేసవి కాలంలో బాటసారులకు, పేదలకు అంబలి కేంద్రాలు, చలివేంద్రాలు ఎంతో మేలు చేస్తాయని కెఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కల్వకుంట్ల వంశీధర్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని నర్సాపూర్ ఎక్స్‌రోడ్డులో అదివారం కెఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 13వ అంబలి కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. వేసవి కాలంలో రాగి అంబలి తీసుకోవడం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందన్నారు. అలాగే ఫౌండేషన్ అధ్వర్యంలో బాటసారుల దాహార్తిని తీర్చిడానికి చలివేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అలాగే నారాయణరావుపేట మండల పరిధిలోని లక్ష్మీదేవునిపల్లిలో అంబలి కేంద్రంతోపాటు చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అయా కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాలరాజు, కాకతీయ టెక్నోస్కూల్ చైర్మన్ మల్లారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు కొండ రాజ్‌కుమార్, ఎజాజ్‌పటేల్, ఫౌండేషన్ ప్రతినిధులు మహమ్మద్ యూసుఫ్, కిరణ్, వెంకట్, రమేష్, గౌరి, గిరి, శ్రీకాంత్, రాజు, శ్రీధర్, మదూరి వెంకటేష్ పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్ధుల సమ్మేళనం



పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్న దృశ్యం

**చేర్యాల, ఏప్రిల్ 23, ప్రభాతవార్త :** మండలపరిధిలోని అకునూర్ గ్రామ ఉన్నత పాఠశాలలో 1989-90 సంవత్సర ంలో పదో తరగతి చదివిన విద్యార్థులు అదివారం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఒకరి బాగోగులు ఒకరిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యానేర్పిన గురువులను ఘనంగా సత్కరించారు. తమతో చదువుకొని అర్థాంతరంగా మృతి చెందిన తోటి స్నేహితులకు, ఉపాధ్యాయులకు నివాళులర్పించారు.

## బసవేశ్వరుడు గొప్ప సంఘ సంస్కర్త

**జహీరాబాద్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** విశ్వగురువు మహాత్మా బసవేశ్వరుడు గొప్ప సంఘ సంస్కర్త అని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, ఉమ్మడి మెదక్ జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్ అన్నారు. ఆదివారం ఆయా మండాల్లోని గ్రామాల్లో 890వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్బంగా పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ బసవేశ్వరుడు సమాజానికి అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో లింగాయత్ సమాజ్ అధ్యక్షులు రాజశేఖర్ శెట్కార్, ప్రధాన కార్యదర్శి రేకుల్లి సుభాష్, మాజీ కౌన్సిలర్ నామ రవికిరణ్, శంకర్‌పాటిల్, డాక్టర్ శరణప్ప, వినయ, బసవదళ్, లింగాయత్ సమాజ్ బాధ్యులు పాల్గొన్నారు. జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని పట్టణంలో బైక్ ర్యాలీని నిర్వహించారు.

# వనదుర్గాదేవి మాత సన్నిధిలో భక్తుల సందడి

**పాపన్నపేట, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** దండకారణ్యంలో స్వయంభూవుగా కొలువుదీరి నిత్యపూజలందుకుంటున్న ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయం ఆదివారం భక్తులతో సందడిగా మారింది. ఆదివారం సెలవు రోజు కావడంతో ఆయా ప్రాంతాల నుంచి భక్తులు తమ పిల్లాపాపలతో ఆలయానికి అమ్మవారిని స్మరిస్తూ చేరుకోవడంతో ఆలయ పరిసరాలు భక్తులతో సందడిగా మారాయి. ఆలయానికి చేరుకున్న భక్తులు తమ మొక్కుబడిలో భాగంగా అమ్మవారికి తలనీలాలు సమర్పించి మంజీరా పాయల్లో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారికి భోనాలు సమర్పించి కుంకుమార్చన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయాన్నే ఆలయ అర్చకులు శంకర్‌శర్మ, పార్థివ శర్మ, మురళి శర్మ, రాము శర్మ, రాజశేఖర్ శర్మలు అభిషేకం, ప్రత్యేక అలంకరణ చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారికి ఒడిబియ్యం నింపి తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు అమ్మవారి దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా అధికారులు, ఆలయ సిబ్బంది తగు ఏర్పాట్లు చేశారు. ఆలయ పరిసరాల్లో ఎస్ఐ విజయ్‌కుమార్ తన సిబ్బందితో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు.





ఏడుపాయల వనదుర్గాదేవికి పూజలు చేస్తున్న అర్చకులు, అమ్మవారి దర్శనానికి బారులు తీరిన భక్తులు